సూర్య ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 25 ఏప్రిల్ 2024 పేజీలు 8

# తెలంగాణ మద్యం బాటిల్స్ స్వాధీనం

నందిగామ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనీష్ కి రాబడిన రహస్య సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులు అశోక్ లేలాండ్ వాహనం పై ఇద్దరు వ్యక్తులు వస్తున్నట్లు సమాచారం రాగ శ ఒక టీమ్ ని ఏర్పాటు చేసి తెలాంగాణ బోర్డర్ దాములూరు వద్ద ఉంచగా అటు వైపు నుంచి వస్తున్న వాహనాన్ని వెంబడించి ఎస్ఐ దుర్గమహేశ్వరరావు మరియు కానిస్టేబుల్స్ మధు, రమేష్ వారిని పట్టుకొని చెక్ చెయ్యగా వారి వద్ద తెలంగాణ మద్యం బాటిల్స్ 306 ఉన్నవి.అందులో వారు నందిగామ కు చెందిన మాడుగుల శాంసన్ మరియు షైక్ గౌష్ గా గుర్తించి సదరు వాహనాన్ని సిజ్ చేసి మరియు ఇద్దరు వ్యక్తులను పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# బందర్‌లో జన సునామి

- కొల్లు రవీంద్ర, బాలశౌరి నామినేషన్
- మాస్ జాతర తలపించిన నామినేషన్ ర్యాలీ
- కిలోమీటర్ల మేర జనసంద్రంతో కిక్కిరిసిపోయిన మచిలీపట్నం రోడ్లు
- కదిలొచ్చిన మహిళ లోకం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : స్వగృహంలో నడకుదుటి నరసింహారావు, కొల్లు సుబ్బారావు చిత్రపటాలకు నమస్కరించి కుటుంబ సభ్యులతో కలసి ఇంటి వద్ద నిర్వహించిన సర్వ మత ప్రార్థనల్లో పాల్గొని.. నామినేషన్ కార్యక్రమానికి



బయలుదేరారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల రాకతో - బందరు వీధుల్లో పండుగ వాతావరణాన్ని తలపించిన నామినేషన్ కార్యక్రమం. ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర తరువాయి 2లో..

## భవజ్ఞ సాయికి అభినందనలు

చల్లపల్లి, మేజర్ న్యూస్ ఏప్రిల్ 24: ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో విద్యన భ్యసించి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 597 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన కె.భవజ్ఞ సాయిని వక్కలగడ్డ సొసైటీ చైర్పర్సన్ హనుమానుల సురేంద్రనాధ్ బెనర్జీ అభినందించారు. వక్కలగడ్డ గ్రామానికి చెందిన భవజ్ఞ సాయి అత్యుత్తమ మార్కులు సాధించటం గ్రామానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పుట్టి వెంకటేష్బాబు, సొసైటీ సిబ్బంది, తల్లిదండ్రులు వీరవెంకటేశ్వరరావు అరుణకుమారి పాల్గొన్నారు.



## వైసీపీకి ఓటేస్తే పథకాలు
# కొనసాగుతాయి..



- 28వరోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం
- గుడ్లవల్లేరు మండలం శేరిదగ్గుమిల్లి...చిన్న గొన్నూరు గ్రామాల్లో గడపగడప ప్రచారం
- అడుగడుగునా మంగళ హారతులు.... వీధి వీధిన పూల మాలలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రజానీకం
- మీ బిడ్డ జగన్ కు ఓటేస్తే మీ ఊళ్లో సచివాలయం కొనసాగుతుంది
- చంద్రబాబుకు ఓటేస్తే అన్నీ కత్తిరింపులు.. ముగింపులే....

గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 28వ రోజుకు చేరుకుంది. గుడ్లవల్లేరు మండలంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని బుదవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని శేరిదగ్గుమిల్లి...చిన్న గొన్నూరు గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ముందుగా శేరిదగ్గుమిల్లి. గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్ఆర్సీపీ శ్రేణులు.... ప్రజానీకం గజ మాలలతో తరువాయి 2లో..

# హోరెత్తిన డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నామినేషన్

- పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ
- ఇక నందిగామ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తాళాలు వేసుకోవడమే : కేశినేని నాని
- సంక్షేమ, అభివృద్ధి వైయస్సార్ పార్టీతోనే సాధ్యం : ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు
- నందిగామ మెజారిటీతో గెలిచి జగనన్నకు గిఫ్టుగా అందజేస్తాం: ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

నందిగామ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నామినేషన్ కార్యక్రమం



బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. వైసిపి పార్టీ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల్లో ఎంపీ కేసినేని నాని, ఎమ్మెల్యే జగన్మోహన్రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఏ రవీంద్రకు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అనంతరం గాంధీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేసినేని నాని, ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ జన ప్రవాహాన్ని చూసి తెలుగుదేశం పార్టీ గుండెలు జారిపోయాయి.నందిగామలో 30 వేల మెజారిటీతో మరోసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విజయం సాధిస్తారు.జగనన్నకు నందిగామను గెలిచి గిఫ్ట్ గా ఇస్తాం ఉన్నారు.2018 లో ఇదే గాంధీ సెంటర్ ల నుంచొని ఎన్నికల ముందు ఒక మాట చెప్పానునందిగామలో ఎమ్మెల్యేలుగా పని చేసిన పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, అడుసుమల్లి సూర్యనారాయణ రావు, ముక్కపాటి, దేవినేని రమణ లు ఏ విధంగా అయితే నందిగామ ఖ్యాతిని నిలబెట్టారోఅదే ఖ్యాతి ప్రతిష్టనుఏమాత్రం దిగజార్చకుండా.కాలర్ ఎగరేసుకునేలా నందిగామ పేరు నిలబెడతానని మాట ఇచ్చాను .నందిగామ ప్రజలు తల ఎత్తుకొని గర్వంగా చెప్పుకునేలా పనిచేశాను. ప్రజల ఆశీస్సులతో గతంలో పాలించిన ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఈ 5 ఏళ్ళలో అభివృద్ధి చేసి చూపించాం మళ్లీ ప్రజలను ఇంకొక అవకాశం అడుగుతున్నాం అన్నారు.ఐదేళ్ల క్రితం నందిగామను వదిలి వెళ్ళినవారు, నేడు నందిగామ వస్తే గుర్తుపట్టలేని విధంగా రూపు రేఖలు మార్చాం, సీఎం రోడ్, చందర్లపాడు రోడ్, రామన్నపేట తరువాయి 2లో..

## ముగిసిన అమ్మవారి జాతర మహోత్సవాలు



3లో..

## జగన్ బాదుడుకి విరుగుడు..ఎన్డీయే కూటమి గెలుపు : కేశినేని వెంకట్



4లో..

(మొదటిపేజీ తరువాయి)

# బందర్‌లో జన సునామి

ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కొనకల్ల నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ  మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద







వ్యాస్ మరియు ఎన్ డి ఏ కూటమి నేతలతో కలిసి  ప్రచార వాహనంపై అభివాదం చేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. నృత్యాలు, సాంప్రదాయ వాయిద్యాలు, మేళ తాళాలు, గరగర నృత్యాలు ర్యాలీలో ఆకట్టుకున్నాయి. అత్యాదునిక ఎల్లో స్నో, పసుపు పేపర్ల యంత్రాల ప్రదర్శనతో పసుపు మయంగా మారిన బందరు రోడ్లు. ఎన్డీయే కూటమి కార్యకర్తలు, ప్రజలు, అభిమానులతో రోడ్లు కిక్కిరిసాయి. ర్యాలీలో కోనేరు సెంటర్ దారి పొడవున పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజానీకం వివిధ రూపాల్లో అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. ఉదయం 11 గంటల ముహూర్తానికి కొల్లు రవీంద్ర తరఫున సతీమణి కొల్లు నీలిమ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. రెండవ సెట్టు జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ దాఖలు చేశారు. మూడవ సెట్టు మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు దాఖలు చేశారు.

# పథకాలు కొనసాగుతాయి..

ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు.... స్థానికులతో  కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి.....  ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ.... రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని  గడపగడపకు



ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, అడుగడుగునా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా,పూల మాలలతో  ప్రజలు సత్కరించారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని క్రైస్తవ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన మంచిని ఎమ్మెల్యే నాని చేసిన వ్యక్తిగత సహాయాన్ని గుర్తు చేసుకుంటు స్థానిక ప్రజానీకం ఎమ్మెల్యే కొడాలి నానికు వివిధ రూపాల్లో తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు పూల వర్షాలు కురిపిస్తూ గజమాలలు వేస్తూ పార్టీ నాయకులు... అభిమానులు ఎమ్మెల్యే కొడాలి నానిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలుచోట్ల ఆయా ప్రాంతాల పెద్దలు....నాయకులు... అభిమానులు.... ప్రజలు.... ఎమ్మెల్యే కొడాలి నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వడమే కాక..... వివిధ రూపాల్లో ఆత్మీయ సత్కారాలు చేస్తున్నారు. ప్రచారం ఆశాంతం తీన్మార్ డప్పుల మధ్య.... టపాసులు కాలుస్తూ స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటేస్తే నాడు నేడు కింద మన పిల్లలకు అందుతున్న ప్రతి లబ్ది ఆగిపోతుంది.....చంద్రబాబుకు ఓటేస్తే అన్నీ కత్తిరింపులు.. ముగింపులే.. మనం ఓటేయడంలో ఏ మాత్రం పొరపాటు జరిగినా పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు.. ఫ్యాన్ మీద ఓటేస్తేనే రాష్ట్రంలో ప్రారంభించిన విప్లవాత్మకమైన కొనసాగుతాయని...ఫ్యాన్ కు ఓటేస్తేనే రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల రాజ్యం కొనసాగుతుందని.. ఫ్యాన్ కు ఓటేస్తేనే.. లంచాలు వివక్ష లేకుండా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చేయ్యాలని.... మీకు ఎవరి వల్ల మంచి జరిగిందో వాళ్లకు మాత్రమే ఓటు వెయ్యాలని.... పేదల పక్షాన పోరాడుతున్న సీఎం జగన్ కు మద్దతుగా నిలుస్తూ.... పెత్తందారులతో వస్తున్న చంద్రబాబు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కొడాలి నాని పిలుపునిచ్చారు.

ఐదేళ్లలో జరిగిన మంచిని చూసి ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్,గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# మొండితోక జగన్ మోహన్ రావు నామినేషన

రోడ్ లను  పూర్తిగా విస్తరించి నగరాన్ని తలపించే విధంగా సెంట్రల్ లైటింగ్ – డివైడర్ల తో అభివృద్ధి చేశాం అన్నారు.గత తెలుగుదేశం హయాంలో ప్రజలకు పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ళ ముందు ఆత్మాభిమానాన్ని చంపుకొని నుంచొని ఉండే పరిస్థితి వ్యక్తిత్వాన్ని చంపుకొని వారి ఇళ్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది.నేడు పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి, ధనవంతుడు ఎవరైనా ఒకటే స్థితి  మీ ఇళ్ళ ముందుకే ప్రభుత్వం వచ్చి పథకాలు అందిస్తుంది పేదవాడైనా –ధనవంతుడైన ఎవరి ఇంటి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదుఎవరి ముందు వ్యక్తిత్వాన్ని–ఆత్మాభిమానాన్ని చంపుకొని నుంచునే అవసరం లేకుండా ప్రభుత్వం మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, వివిధ హోదాల్లో ఉన్న వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంకితభావం, నిబద్ధతతో పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంది

**ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్**

గన్నవరం,ఏప్రిల్ 24, మేజర్ న్యూస్. సమాజంలో అంకితభావం, నిబద్ధతతో పనిచేసేవారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని గుడివాడ డివిజన్ మాజీ ఉప విద్యాశాఖధికారి, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ జి జయబాబు  అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో బుధవారం  దావాజిగూడెం ముక్కముల జగదీశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు అత్యుత్తమ సేవలు అందించిన రిటైర్మెంట్ అయిన జీవశాస్త్ర అధ్యాపకులు పచ్చల శేషగిరిరావు కి ఘనంగా సత్కరించడం జరిగింది. గుడివాడ డివిజన్ మాజీ ఉప విద్యాశాఖధికారి, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ జి జయబాబు మాట్లాడుతూ పచ్చల శేషగిరిరావు గుంటూరు జిల్లా పసుమర్రు గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి తరువాత కృష్ణా జిల్లా మండవల్లి టాన్సఫర్ అయ్యారని అనంతరం గన్నవరం మండలం దావాజిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు మంచి విద్యాను అందించడమే కాకుండా డ్రాయింగ్ ఆర్ట్స్ పై నైపుణ్యాన్ని నేర్పించడం జరిగిందని జయబాబు అన్నారు. గన్నవరం ప్రాంతంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగ బాలలకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు వంటి అద్భుతమైన సేవలు అందించడం అభినందనీయమని జయబాబు తెలిపారు. దివ్యాంగులకు విద్యార్థులకు, పేదలకు, వృద్దులకు, వితంతువులకు అండగా ఉంటూ,రక్తదానం లో కూడా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సేవలు గొప్పవని జయబాబు  అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ 33 సంవత్సరాలు సర్వీసు లో శేషగిరిరావు మాష్టారు ఎంతో అంకితభావం తో పాఠశాలను దేవాలయంగా భావించి మంచి సేవలు అందించారని ఆయన తెలిపారు.ఒక ప్రక్కన విద్యార్థులకు మంచి భోధన మరో ప్రక్క డ్రాయింగ్ నేర్పడం సొంత ఖర్చులతో పాఠశాల లో సైన్సు జాతీయ నాయకులు బొమ్మలు వెయ్యడం ఎంతో మంది మన్ననలు పొందారని ఆయన అన్నారు. నాటికలు నాటకాలు కాలేజి చదువుకున్న రోజుల్లో వేస్తూ



అదే మక్కువతో 16 నంది అవార్డులు, 600 పైగా అవార్డులు రావడం మామూలు విషయం కాదని శేషగిరిరావు మాష్టారు పదవీ విరమణ తరువాత ఈ సమాజానికి తనకు వచ్చిన నైపుణ్యాన్ని నేర్పాలాని వెంకట్ ఆకాంక్షించారు. శేషగిరిరావు మాష్టారు వలె వారి సతీమణి జాస్తి విజయ గన్నవరం మండలం వెంకట నరసింహపురంలో హెచ్.యం గా ఉద్యోగం చేస్తూ విద్యార్థులను సొంత బిడ్డలు గా భావిస్తూ ప్రజలు ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు మన్ననలు పొందారని, కుమారుడు వివేక్ హైదరాబాద్ లో మల్టీమీడియా రంగంలో చేస్తున్నారని వెంకట్ తెలిపారు. పదవీ విరమణ చేసిన శేషగిరిరావు మాష్టారు శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని వెంకట్ తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు 16 నందుల అవార్డుల గ్రహీత పచ్చల శేషగిరిరావు మాష్టారు మాట్లాడుతూ  33 సంవత్సరాల సర్వీసు లో విద్యార్థులకు చేసిన సేవలకు ఎంతో ఆత్మ సంతృప్తి తో ఉన్నానని నేను చేసిన సేవలకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వారు గుర్తించి సత్కరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కుటుంబ సభ్యులు గురించి పట్టించుకోలేని రోజుల్లో గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల కొరకు ఒక సామాన్యమైన వ్యక్తి సంకాబత్తుల వెంకట్ స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం చాలా గొప్ప సేవని నా పరిచయాలతో స్పందన నకు సహకారాన్ని అందిస్తానని ఆయన తెలిపారు. కరోనా క్లిష్టమైన పరిస్థితులలో కరోనా పేరు చెబితే భయపడే రోజులు, మంచి చెడ్డలకు బంధువులు సైతం రాకపోకలు నిలిచిన రోజులు అలాంటి పరిస్థితులలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో 65 రోజులు 20,000 మందికి భోజనాలు, నిత్యావసర వస్తువులు, మందులు, కూరగాయలు అందించిన ఘనత హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కి చెందుతుందని శేషగిరిరావు మాష్టారు  తెలిపారు.

స్పందన మానసిక వికాస కేంద్రం ప్రిన్సిపాల్ సంకాబత్తుల రజిత వెంకట్ దావాజిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు దొడ్డ కుమార్, బావిశెట్టి ప్రదీప్, పూజిత సంకాబత్తుల ధనుంజయ్  సిబ్బంది పాల్గొన్నారు.

# వంద కేసుల తెలంగాణ మద్యం స్వాధీనం

జగ్గయ్యపేట, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: పట్టణంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం నందు అసిస్టెంట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెంట్ మైలవరం. సి భార్గవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యస్.ఈ.బి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రామకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో తెలంగాణ నుండి తక్కెళ్ళపాడు గ్రామం నందుదాడులు నిర్వహించగా ఆటోలో వంద కేసులు (ఆరు లక్షల యాభై వేల) రూపాయల విలువ గల. తెలంగాణ మద్యాన్ని తరలిస్తుండగా జగ్గయ్యపేట సేబ్.సిఐ మణికంఠ రెడ్డి వారి సిబ్బంది వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.



ఆటోని అదులోకి తీసుకొని ఆటో డ్రైవర్ ని విచారించగా. తెలంగాణ లోని కోదాడ నుండి ఇబ్రహీంపట్నం వరకు కిరాయికి తీసుకెళ్ళు తున్నట్లు ఆటో డ్రైవర్ సమాచారం ఇచ్చారని తెలిపారు. పూర్తి విచారణ చేపట్టామని ఇందులో ఎవరి పాత్ర ఉన్న వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే యన్.టి.ఆర్ జిల్లా వ్యాప్తంగా యస్.ఈ.బి పట్టుకున్న అక్రమ మద్యం తరలింపు కేసులలో జగ్గయ్యపేట సెబ్ సిఐ యస్. మణికంఠ రెడ్డి,వారి సిబ్బంది పట్టుకున్న కేసులే అత్యధికమని వారికి ప్రభుత్వం తరఫున రివార్డులను సిఫార్సు చేస్తామని ఆయన అన్నారు. ఎలక్షన్ కోడ్ అమలు నుండి ఇప్పటివరకూ మణికంఠ రెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో 76 కేసులు నమోదు చేశారని, 93 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి. 2051 లీటర్ల మద్యం 15 వాహనాలు సీజ్ చేయటం జరిగిందని. వాటి విలువ సుమారు 84 లక్షల, 24 వేల రూపాయలు వరకు ఉంటుందని. దీనితో పాటు రెండు వందల యాభై మంది పై మండల తహసీల్దార్ వారి సమక్షంలో బైండోవర్ లను, పదకొండు మంది మీద హిస్టరీ షీట్ ని ఓపెన్ చేస్తామన్నారు.

అక్రమ మద్యం, గంజాయి లాంటి వాటిని తరలించిన,నిల్వ ఉంచిన, అమ్ముతున్న సమాచారాన్ని పౌరులు ఎవరైన తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి, అక్రమ నిల్వల పై ఉక్కుపాదం మోపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. అసిస్టెంట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెంట్ మైలవరం సి భార్గవ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ మణికంఠ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పి.ఎ.సి.రామసామి రాజా జయంతి వేడుకలు

**-పేదలకు దుప్పట్ల పంపిణీ**
**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

జగ్గయ్యపేట,ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: రామకోసిమెంట్ ప్రముఖ పారిశ్రామికవేత్త పి.ఎ.సి. రామసామి రాజా 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలనతో రాంకో సిమెంట్



యాజమాన్యం ఆధ్వర్యంలోపూజా కార్యక్రమాలు నిర్వహించి దేవాలయంలో జ్యోతిని వెలిగించుకొని, ర్యాలీగా ప్రారంభమైన ఈ వేడుకలు, చిల్లకల్లు, ఓహెచ్ కాలనీ, జగ్గయ్యపేట మీదుగా ర్యాలీనిర్వహించబడింది. జగ్గయ్యపేట పట్టణంలో పేదలకు ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ దుప్పట్లు పంపిణీ చేశారు. అగ్రహారం చర్చి దగ్గర పేదలకు స్వీట్స్ పంపిణీ చేశారు. తదనంతరం జయంతిపురం మీదగా ర్యాలీ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ చేరుకొని



అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలతో మధ్యాహ్నం పూజా కార్యక్రమాలు ముగించారు. అనంతరం రాంకో సిమెంట్ కాలనీ లో సాయంత్రం ఆహ్లాదకరమైన వాతావరణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ ఏ ఎ ఫ. వైస్ ప్రెసిడెంట్ ఎస్ వి ఆర్ కె మూర్తి ఎస్ వి పి వర్క్స్, ఫరూక్ మహమ్మద్ జిఎం అడ్మిన్ అకౌంట్స్. మండా రామకృష్ణ సాయి డీజీఎం హెచ్ఆర్, పాఠశాల ప్రిన్సిపల్ సానం ఏలేశ్వరావు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ సభ్యులు, చైర్మన్ వెంకయ్య , రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు రాంకో సిమెంట్ కాలనీ కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుని, విద్యార్థులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# నరసింహారావే కొనసాగుతారు- టీడీపీ బీసీ సంఘం నేతలు

గుడివాడ, మేజర్ న్యూస్: బిసి సంఘులు ఏర్పాటు చేసుకున్న సంఘం ఏ పార్టీకి సంబంధం ఉండదని గుడివాడ నియోజవర్గ బిసి సంఘం అధ్యక్షుడు తాను వైసిపికి రాజీనామ చేసి టిడిపిలోకి వస్తే అయనను బిసి సంఘం అధ్యక్షుడిగా తొలగిస్తునట్లు వైసిపికి చెందిని బిసి సంఘం గౌరవ అధ్యక్షుడు రావులకోల్లు మల్లేశ్వరరావు ప్రకటించడం ఏమిటని టిడిపి బిసి సంఘం నాయకులు నెరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, మజ్జాడ నాగరాజు, యర్లగడ్డ సుధారాణి, మడకా అరవింద్, కోలవెన్ను గోపాలకృష్ణలు



పశ్నించారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన టిడిపి బిసి సంఘం నేతలు విలేకర్ల సమావేశంలో బిసి సంఘం నాయకులు టిడిపి గుడివాడ నియోజవర్గ అధ్యక్షుడు దారం నరసింహరావును కొనసాగిస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలకు వెన్నుదన్నుగా ఉన్న టిడిపిలోనే బిసిలు ఉంటారన్నారు. కొడాలి నాని మంత్రి ఆయను తరువాత ప్రకటించిన నాగరపాడు, మందపాడు, కమినిటి హాల్ విషయంలో మోసం చేశారన్నారు. అందుకే దారం వైసిపి వీడి టిడిపిలోకి రావడం జరిగిందన్నారు. బిసి సంఘం అనేది బిసిల కోసం ఏర్పాటు చేసుకున్నదని గుర్తు పెట్టుకోవలన్నారు. బిసి సంఘం గౌవర అధ్యక్షుడు రావులకోల్లు వైసిపిలో ఉంటే మాకు అనవసం ఆయన దారం సరిసంహరావు టిడిపిలోకి వెళ్ళినందుకు అయనను సస్పెండ్ చేస్తునట్లు ప్రకటించడం ఎంటన్నారు. బిసి సంఘం ఏమైన వైసిపి పార్టీకి చెందనదా అన్ని ప్రశ్నించారు. దారం నరసింహరావు. టిడిపి పార్టీతో పాటు బిసి సంఘం అధ్యక్షుడిగానే కోనసాగుతరన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు షేక్ మౌలాలీ, షేక్ రబ్బాని, కె. సురిబాబు, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో వడ్డాది

గుడివాడ,మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గుడివాడ నియోజవర్గ అసెంబ్లీ కాంగ్రెస్పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు(రాజేష్), పార్టీ ఇన్చార్జి శిష్టా దత్తత్రేయులతో కలసి స్థానిక ముబారక్ సెంటరో ఎన్నికల



ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 9 పథకాలు రాహుల్ గాంధీని ప్రధాని మంత్రి చేస్తాయన్నారు. ప్రతి పేదకుటుంబానికి కాంగ్రెస్పార్టీ అడగా నిలిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు దగాని నిశ్చల, మధుకృష్ణ, వడ్డాది శివకృష్ణ, కసిరెడ్డి సత్యవత్తి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అమ్మవారి జాతర మహోత్సవాలు

నందిగామ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: మండలం లోని అంబారుపేట గ్రామంలో వేంచేసిన అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి ఐదవ రోజు బుధవారం ముగింపు సందర్భంగా ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ వేద పండితులు నందిగామ సుబ్బారావు శర్మ దుర్భాకుల రఘునాధ అవధాని ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చార నడుమ శ్రీ సత్యమమ్మ వారికి



ప్రత్యేక అలంకారంలో విశేషాలు మూలమంత్ర హోమాధి క్రతువులు పూర్ణాహుతి పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం: అప్పారావు

**టిడిపి, వైసిపి లు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడలేకపోయాయి**

జగ్గయ్యపేట, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: జగ్గయ్యపేట ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా కర్నాటి అప్పారావు నామినేషన్



దాఖలు చేసి ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో నారా చంద్రబాబు నాయుడు బిజెపితో జతకట్టి రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా కానీ, ప్రత్యేక ప్యాకేజీ కానీ తీసుకు రాలేకపోయారని, అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని వీరిద్దరి హయాంలో రాష్ట్రం కుంటుపడిందని రాష్ట్ర భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కానీ, పోలవరం ప్రాజెక్టు కానీ కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజలందరూ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన కోరారు.

## ఏఐటియుసి ఆటోనగర్ యూనియన్ అధ్యక్షా, కార్యదర్శులుగా ముసలయ్య, సురేషు

గుడివాడ, మేజర్ న్యూస్: ఆటోనగర్కు చెందిన వివిధ కార్మిక సంఘులకు చెందిన కార్మికులలో ఏఐటియుసి కమిటి అధ్యక్షా, కార్యదర్శులుగా జి. ముసలయ్య, కె. సురేష్ ను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ, ఏఐటియుసి గుడివాడ నియోజవర్గ కార్యలయంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్ బాబు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోనగర్కి చెందిన వివిధ యూనియన్లకు చెందిన కమిటి సభ్యులు కమిటి అధ్యక్షుడిగా జి. ముసలయ్య, కార్యదర్శిగా కె.సురేష్ ను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సభ్యులు రంజిత్ కుమార్, బాలు, ధనుష్, సన్నీ, సంతోష్ కుమార్, విజయ్ కుమార్, నానిబాబు. దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ బాదుడుకి విరుగుడు..ఎన్డీయే కూటమి గెలుపు : కేశినేని వెంకట్



## 35వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ: ప్రజలకు ముద్దులు పెడుతూ, మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లుగా సామాన్యులపై మోపిన బాదుడు కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అలాగే నవరత్నాలంటూ నవమోసాలు చేశాడని యువనాయకుడు కేశినేని వెంకట్ అన్నారు. పశ్చిమనియోజకవర్గం 35వ డివిజన్ లో మీసాల రాజారావు వంతెన సెంటర్ పరిధిలో, కొప్పెల వారి వీధి ప్రాంతంలో ఈ ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరిగింది. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

జగన్ అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానం రద్దు చేసి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేశాడని, అమరావతి రాజధాని నిర్మాణం ఆపేసి రాష్ట్రాభివృద్ధిని ఏ విధంగా అడ్డుకున్నాడో వివరించాడు. పథకాల పేరుతో పదిమంది పేదలకు పది రూపాయలు ఇచ్చి, వంద మంది పేద ప్రజల నుంచి వందరూపాయలు వసూలు చేస్తున్నాడని తెలియజేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా నిత్యావసర సరకులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. సామాన్యులు, పేదవాళ్లు బతకలేని విధంగా విద్యుత్తు ఛార్జీలు, ఆర్టీసీ, మద్యం ధరలు పెంచి పేదల జీవితాలను ఏ విధంగా రోడ్డు పాలు చేశాడో తెలియజేశారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఎన్డీయే అభ్యర్థులైన సుజనా చౌదరికి కమలం గుర్తుపై, ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బూదాలి నందకుమారి , సెక్రటరీ ఇత్తడి నాగలక్ష్మి, ఇత్తడి చార్లెస్ , క్లస్టర్ ఇన్చార్జ్ హనుమంతురావు , మాజీ కార్పొరేటర్ పైడిమాల సుభాషిని, పైడిమాల రాజు బూత్ కన్వీనర్లు కొదమల రాజు గారు, మణిబాబు, రవికిషోర్, ఆసిఫ్, భాస్కరరావు , కర్రి సునీత, బిజెపి మహిళ నాయకురాలు నాగలక్ష్మి తోపాటు బిజెపి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసగించిన జగన్ కు గుణపాఠం చెప్పాలి: కేశినేని జానకి లక్ష్మీ



## 29వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ: ఎన్నికలకు ముందు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసగించి..దోపిడీయే లక్ష్యంగా రాష్ట్రంలో పాలన సాగించిన జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్ధి కేశినేని శివనాథ్, టిడిపి సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సెంట్రల్ నియోజకవర్గం 29వ



డివిజన్ మధురానగర్ లో జానకిలక్ష్మీ బుధవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం సాయిబాబా కాలనీ 1వ లైన్ నుంచి 13వ లైన్ వరకు, గద్దె బాబురావు రోడ్డు, రాఘవ మస్తాన్ రావు రోడ్డులలో సాగింది. జానకి లక్ష్మీ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా జానకి లక్ష్మీ మాట్లాడుతూ మద్యనిషేధం పై జగన్ ఇచ్చిన మాటను తుంగలో తొక్కాడని, జేబులో



డబ్బులు నింపుకునేందుకు మద్యం నిషేధం పక్కన పెట్టి నాసికరకం మద్యం రాష్ట్రంలో పంపిణీ జరిగేలా చూస్తూ ప్రజల ఆరోగ్యం నాశనం చేస్తున్నాడని తెలియజేశారు.

రాష్ట్రంలో ఉచిత ఇసుక రద్దు చేసి భవననిర్మాణ కార్మికుల పొట్టకొట్టాడని,రాష్ట్రానికి పరిశ్రమలు, కంపెనీలు రాకుండా చేసి యువత జీవితాలతో ఆటలు ఆడుకున్నాడన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇందుకోసం ఎన్డీయే అభ్యర్థులైన బొండా ఉమామహేశ్వరరావు, ఎంపి అభ్యర్ధి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో డివిజన్ ఇన్చార్జి నెక్కంటి ప్రసాద్ , డివిజన్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్., సెక్రటరీ సూరి, అంగిరేకుల వెంకట రాంబాబు, వెంకన్న, అరవింద్, ప్రసాద్, రత్తయ్య , సత్యనారాయణ,పైడి రాజు, కొండల రావు , జయరాం,రాజీ,రేణుకా, ఝాన్సీ, జనసేన పార్టీ ప్రెసిడెంట్ కెంబురి కృష్ణ, భవాని, రమణ లో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.





## నూతనంగా కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన కొనకళ్ళ నారాయణరావు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల నందు హిందూ కళాశాల సంస్థల చైర్మన్ డి.జి శాస్త్రి, మరియు ప్రెసిడెంట్ కొనకళ్ళ నారాయణరావు నూతనంగా కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఉన్న కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యత పెరిగిందని అందుకు అనుగుణంగా పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల నందు నూతనంగా కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ ని ప్రతి ఒక్క విద్యార్థిని ఉపయోగించుకోవాలని వారికి సూచించారు.అలాగే విద్యార్థి దశ నుండే కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకొని వారి భవితకు బాటలు వేసుకోవసలని విద్యార్థునులకు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో హిందూ కాలేజీ పాలకమండలి సభ్యులు వి.వి.వి. శాస్త్రి, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, హిందూ కాలేజ్ ప్రిన్సిపాల్ కుటుంబరావు, యం.బి.ఏ.కాలేజ్ ప్రిన్సిపాల్ షిఫాలి, లా కాలేజ్ ప్రిన్సిపాల్ రాయల్, ఇంజనీర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ నాగ జ్యోతి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితుల ఆశీర్వచనం అందుకున్న రవీంద్ర

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : నామినేషన్ మహోత్సవ కార్యక్రమానికి బయలుదేరేముందు వేద పండితుల ఆశీర్వచనం, దైవజనుల ప్రార్ధనలు, పెద్దల ఆశీర్వచనం అందుకుని బయలుదేరిన బందరు తెదేపా జనసేన బిజెపి



ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ నామినేషన్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ బుధవారం ఎన్నికల అధికారి ఆర్డీవో



# బాలసౌరి నామినేషన్కు భారీగా తరలివెళ్లిన నేతలు





చల్లపల్లి,మేజర్ న్యూస్ ఏప్రిల్ 24 : మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలసరి నామినేషన్కు టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు బుధవారం ఉదయం చల్లపల్లి మండలం నుంచీపెద్దఎత్తున తరలివెళ్లారు. గ్రామాల నుంచీ చల్లపల్లి ఏటీఎం సెంటరుకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలుర్యాలీగా వెళ్లారు. ద్విచక్ర వాహనాలు, కార్లతో పెద్దఎత్తున మచిలీపట్నం వెళ్లగా, మాజేరు నుంచీ భారీ బైక్‌ర్యాలీ నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లింది. జనసేన నేతలు, చల్లపల్లి మండల టీడీపీ నాయకులు, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీతోనే బీసీలకు న్యాయం..

### తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: టీడీపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం ఉదయం నందిగామ పట్టణం 15 వ వార్డులో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. స్థానిక నేతల సమక్షంలో సుమారు 30



కుటుంబాలకు పైగా వైసీపీ వీడి టిడిపి లో చేరారు. వీరిలో గోరంట్ల రామారావు, మనబోతుల వెంకట్రావు, తెప్పలి దుర్గారావు, అరబోలు లక్ష్మి, మనబోతుల అశోక్, బత్తిన రాంబాబు, బత్తిన సత్యం, నాయని లక్ష్మీనారాయణ, పాశం దుర్గారావు, ఖమ్మం వెంకట దుర్గారావు, బాయని లక్ష్మయ్య, బత్తిన రమేష్, గోరంట్ల రమేష్, గోరంట్ల వెంకట రావమ్మా, మొద్దుశెట్టి హనుమంతరావు, అరబోలు చిన్న నరసింహారావు, తెప్పలి జగదీష్, గోరంట్ల గోపి, తిప్పలి రాజేష్, గోరంట్ల శ్రీనివాస్, తోట చంద్రశేఖర్, నాయిని ఏసు, పొదిలి నరసింహారావు, పాశం దుర్గాప్రసాద్, గోరంట్ల వెంకటరావు, ఎర్రబోలు లక్ష్మి, ఎర్రబోలు నందు, తెప్పలి నరసింహారావు లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలు తమను ఆకర్షించాయనీ, గతంలో టీడీపీ అందించిన సుపరిపాలన ఇంకా మరువ లేకున్నామన్నారు. టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయానికి మావంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రింకింగ్ వాటర్ సమ్మర్ యాక్షన్ ప్లాన్

నందిగామ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: కమిషనర్ హేమమాలిని ఆదేశాల మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్-2024లో భాగంగా నందిగామ పురపాలక సంఘం నందు వేసవి నీటి ఎద్దడి దృష్ట్యా మంచినీటి కొరత నివారించుటకు యుద్ధ ప్రాతిపదికన కొత్త మున్నేరు స్కీమ్ మరియు కీసర స్కీమ్ నందు అదనపు బోర్లు ఏర్పాటు చేయుటతో పాటు రూరల్ వాటర్ సప్లై అధికారుల అనుమతితో సరిపడా మంచినీటిని డ్రా చేసి మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా తగు చర్యలు తీసుకోవడమైనది మున్సిపల్ ఏఈ పని భూషణ్ అన్నారు. ఏఈ పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ పైప్ లైన్ లీకేజ్ లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు




చేయించడమైనది. వాటర్ పైప్లైన్ లేని ప్రాంతాలకు మరియు నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేయుటకు 9 అద్దె ట్యాంకర్ లను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నాము. ప్రజలందరూ కూడా నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవలెను.

గ్రౌండ్ వాటర్ లెవెల్స్ తగ్గుట వలన అధిక శాతం అపార్ట్ మెంట్ మరియు కమర్షియల్ బిల్డింగ్ నందు ఉన్నటువంటి ప్రైవేటు బోర్ల నుండి నీరు రావడం లేదని సంబంధిత ప్రజల నుండి ఫిర్యాదులు అందుచున్నవి. ఈ ఫిర్యాదులు పరిష్కరించుటకు వ్యక్తిగత ప్రైవేటు వాటర్ టాంకర్ల ద్వారా నామమాత్రపు రుసుముతో 3 ప్రత్యేక టాంకర్ ఫిల్లింగ్ పాయింట్ లను అనగా కీసర మెయిన్ రోడ్డు వద్ద,ముక్కపాటి కాలనీ ఫైర్ స్టేషన్ వద్ద, జర్వాయర్ వద్ద ఏర్పాటు చేయడమైనది. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనవలసినదిగా కోరుతున్నాము. నీటి సరఫరాకు సంబందించి ఫిర్యాదుల తక్షణ చర్యలకు నందిగామ పురపాలక సంఘ కార్యాలయము నందు టోల్ ఫ్రీ నెంబర్ : 9493814856 తో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగింది మరియు ఇతర అత్యవసర వివరముల కొరకు జి.రంగారావు (ఫిట్టర్) సెల్ నెం. 9912282157 సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# యార్లగడ్డ గెలుపు గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చారిత్రక అవసరం

### లిటిడిపి సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

గన్నవరం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :రాబోయే శాసనసభ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు నామినేషన్ జరిగింది. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ఘనవిజయం సాధించాలని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ



స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బుధవారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నుంచి నామినేషన్ వేయడానికి ర్యాలీగా వస్తున్న గన్నవరం నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును టిడిపి సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు గన్నవరంలోని హెచ్.సి.ఎల్ క్రాస్ రోడ్డు వద్ద కలిసి స్వామివారి శేషవస్త్రాన్ని అందజేసి అక్షింతలు వేసి ఆశీస్సులు అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ 6 పథకాలతో పాటు యార్లగడ్డ వెంకట్రావు చేపట్టబోయే సూపర్ 6 పథకాలయిన బ్రహ్మలింగం చెరువు రిజర్వాయర్ గా అభివృద్ధి చెయ్యటం, బండారుగూడెం వద్ద పోలవరం కుడికాలువ నుంచి ఏలూరు కాలువకు అనుసంధానం చేసి గోదావరి జలాలు తరలింపు తదితర పథకాలు పూర్తి కావాలంటే రాబోయే ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించవలసిన చారిత్రాత్మక అవసరం రాజకీయాలకు అతీతంగా గన్నవరం ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి నాయకులు తుమ్మల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం మొత్తం ఫ్యాన్ గాలి వీస్తుంది

### -నామినేషన్ దాఖలు చేసిన సామినేని
### -చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరు: ఉదయభాను

జగ్గయ్యపేట, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: జగ్గయ్యపేట తాసిల్దార్ కార్యాలయంలో జగ్గయ్యపేట వైసిపి శాసనసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆర్ వో కు ఉదయభాను నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం ఫ్యాను గాలి



వీస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సుపరిపాలన చేశారని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా పూర్తి చేశారని అన్నారు. అదే చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ప్రజలు చంద్రబాబుని నమ్మేస్థితిలో లేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని సింగిల్ గా ఎదుర్కొనే దమ్ము లేక జనసేన తో పొత్తు పెట్టుకొని ఇంకా బలం సరిపోక ఢిల్లీ వెళ్లి బిజెపి వాళ్ళ కాళ్లు గడ్డాలు పట్టుకొని వాళ్ళని కలుపుకొని ముందుకు వెళుతున్నాడని ఉదయభాను అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మళ్లీ సీఎంగా చూసేందుకు తహతలాడుతున్నారని ఆయన అన్నారు. వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని నాని ని జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఉదయభాను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్న, వైసీపీ పట్టణ అధ్యక్షులు లు ఆకుల శ్రీకాంత్ ,బాజీ, పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్, ప్రముఖ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు, ఉదయభాను సతీమణి విమల భాను, తనయులు యువ నాయకులు కృష్ణ ప్రసాద్ బాబు, కుమార్తె పద్మ ప్రియాంక, సోదరీమణులు దుర్గ, చాముండేశ్వరి, వైసిపి నాయకులు అనంత సత్యనారాయణ, కొమ్మవరపు భాను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# హామీలపై మాట తప్పి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన జగన్ ను నిలదీయాలి

### -కేశినేని శ్రీదేవి
### -55వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ: కేంద్రప్రభుత్వం అన్ని రకాలుగా సాయం అందిస్తున్నా, పోలవరం నిర్మాణం పూర్తి చేయకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించకుండా..అప్పులపాలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ 55వ డివిజన్ లో బుధవారం విస్తృతంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం కంసాలీ పేట, నైజం గేట్, రెల్లీస్ టెంపుల్, అబ్దుల్ సత్తార్ వీధి, అంబేద్కర్ బొమ్మ వీధి, ఆరు పంపుల రోడ్, నారాయణ స్వామి వీధి, సి.ఎస్.ఐ స్కూల్ వీధుల్లో సాగింది. చిరువ్యాపారులతో పాటు , ఇంటింటికి వెళ్లి ఓటర్లకు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు.

జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం దివాళా తీస్తుందని, అలా కాకుండా వుండాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలి..చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడగటానికి వస్తానన్న జగన్ ను మహిళలు నిలదీయాలని కోరారు.కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సమన్వయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు..మట్టి నుంచి మద్యం వరకు అన్నింట్లో జగన్





అవినీతికి పాల్పడ్డారని వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే కొండప్రాంతాల్లో నివసించే నివాసితులకి పట్టాలు అందజేస్తారని కేశినేని శ్రీదేవి తెలిపారు. కనుక ఎన్డీయే అభ్యర్దులైన సుజనా చౌదరికి కమలం గుర్తు పై , ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మొహ్మద్ జాహీద్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఫజల్,మల్లేశ్వరి, షబ్బీర్, రేష్మ, ధన, ముంతాజ్, శిలార్, రాజుతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న కే బి కే గ్రామ నాయకులు

నందిగామ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: మండలంలోని బెల్లం పాలెం గ్రామంలో వైసిపి నాయకులకు కూటమి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పార్టీలో



చేరివారికి టీడీపీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.ఎన్నారై అమ్మినేని చందు , స్థానిక గ్రామ పార్టీ నేతల నేతృత్వంలో పాత బెల్లంకొండ పాలెం గ్రామం నుండి వడ్లమూడి లక్ష్మీనారాయణ వైసీపీ బూత్ కన్వీనర్, చిరుమామిళ్ల కోటయ్య సవలం పున్నయ్య మోచర్ల వెంకటకృష్ణ , ముచ్చు వీరాంజనేయులు మరియు కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామం నుండి బండ్లమూడి శివ వారి అనుచరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.బిఈ కార్యక్రమంలో వివిధ హెూదాలోన తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వల్లభనేని వంశీ నామినేషన్



గన్నవరం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వల్లభనేని వంశీ ఈ రోజు ఉదయం 9:30గంటలకు గన్నవరంలోని తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దావాజీగూడెం రోడ్డు కళ్యాణి టవర్స్ లోని వారి ఇంటి వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాయకులు, కార్య కర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# బాణాసంచాతో దద్దరిల్లిన కంచికచర్ల

### కిలోమీటర్ల మేర బారులు తీరిన బైకులు

కంచికచర్ల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ అభ్యర్థి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు నామినేషన్ కార్యక్రమంనికి కంచికచర్ల నుండి వైసీపీ పార్టీ



శ్రేణులు భారీగా తరలి వెళ్లారు బుధవారం స్థానిక పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు అధ్వర్యంలో స్థానిక మార్కెటింగ్ యార్డ్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమైంది సర్పంచ్ వేల్పుల సునీత ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు స్థానిక నాయకులతో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నాయకులు యార్డ్ నుండి పాదయాత్ర కార్యకర్తల బైక్ ర్యాలీ కంచలమ్మ గుడి వరకు జరిగింది.ఈ పాదయాత్ర ర్యాలీ అందరిని ఆకట్టుకుంది.నెహ్రూ సెంటర్లో భారీ బాణాసంచా శబ్దాలతో ప్రాంతమంతా దద్దరిల్లింది. ముందుగా ఇందిరా కాలనీ హనుమాన్ పేట వసంత కాలనీ అరుంధతి అంబేద్కర్ కాలనీ నుండి ఆయా నాయకుల తో బైక్ ర్యాలీలు మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకున్నాయి. అక్కడి నుండి ప్రారంభమైన ర్యాలీ స్థానికులకు విజయోత్సవ ర్యాలీని తలపించింది. ర్యాలీ కిలోమీటర్ల పడవన భారీ ఎత్తున కొనసాగటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక అంశం.



### అవ్వాతాతలకు పింఛన్లు

# రూ4,000లకు పెంపు

**–మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్.**

**–జి.కొండూరు మండలం ఆత్కూరులో ప్రచారం.**

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, ఏప్రిల్ 24: తెలుగుదేశం పార్టీ మహాకూటమి అధికారంలోకి రాగానే అవ్వతాతలకు, అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్ రూ.4,000లు పెంచి ఇస్తామని మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ గారు పేర్కొన్నారు.



జి.కొండూరు మండలం ఆత్కూరు గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో నేను ఆశించిన విధంగా అభివృద్ధి చేయలేకపోయానని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని సైతం నిర్లక్ష్యం చేశారన్నారు.అభివృద్ధి లేని సంక్షేమం, సంక్షేమం లేని అభివృద్ధి సమాజానికి చేటన్నారు.వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయనందుకు ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రానందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో విద్యుత్ చార్జీలు పెరిగి పేదలకు భారం అయ్యాయన్నారు.ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రానందుకు, విద్యుత్తు ఛార్జిల భారంతో ఏ పరిశ్రమ కూడా నడవనందువల్ల, ఉద్యోగాలు రాక కొత్త పరిశ్రమలు లేక ఉన్న పరిశ్రమలు మూతపడటం వల్ల ఏపీలోని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ మహాకూటమితోనే సాధ్యమన్నారు.తనతోపాటు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) గారికి కూడా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, తెలుగుదేశం, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాబు గ్యారెంటీ పథకాలు మహిళలకు చేయూతగా వుంటాయి: కేశినేని జానకి లక్ష్మీ

విజయవాడ: ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమలు బోయే మహిళా శక్తి పథకాలు మహిళలకు చేయూత తోపాటు భరోసాగా నిలుస్తాయని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో మహిళలతో మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమం వాంబే కాలనీలో జరిగింది. వారి సతీమణులు ఎన్డీయే అభ్యర్థులైన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత కలిసి చేపట్టిన ఈ పాదయాత్రను బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఈ పాదయాత్రను కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత కొనసాగించారు. టిడిపి, జనసేన, బిజెపి మహిళ నాయకులు, కార్యకర్తలతో వాంబే కాలనీ జి బ్లాక్ దగ్గర ప్రారంభమైన ఈ పాదయాత్ర ఎఫ్ బ్లాక్, ఈ బ్లాక్, డి బ్లాక్, సి బ్లాక్, బి బ్లాక్, ఎ బ్లాక్ మీదుగా హెచ్ బ్లాక్ వరకు సాగింది. ఈ పాదయాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా... జనాల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ పాదయాత్రలో జానకి లక్ష్మీ ఓటర్లతో మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాల



కరపత్రాలను పంపిణిచేశారు. టిడిపి సూపర్‌సిక్స్ గ్యారెంటీ పథకాలతో మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుందని తెలియజేశారు. అలాగే మహిళలను ఆర్థిక బలవంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గాస్ సిలిండర్లు అందజేయనున్నారని తెలిపారు. నవరత్నాలంటూ మాయమాటలు చెప్పి జగన్ ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేయటమే కాకుండా దోచుకున్నాడని వివరించారు. ఇలాంటి రాక్షసుడ్ని ఓటు అనే వజ్రాయుధంతో గద్దె దింపి ఇంట్లో కూర్చోపెట్టాలని పిలుపునిచ్చారు. మహిళలకు మేలు చేయబోయే ఎన్డీయే కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. మే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులైన కేశినేని శివనాథ్, బొండా ఉమాను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, జనసేన నాయకులు బొలిశెట్టి వంశీకృష్ణ, బిజెపి నామి శెట్టి వెంకట్ , టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జన ప్రభంజనంతో దేవినేని అవినాష్ భారీ నామినేషన్ ర్యాలీ

**మద్దతు తెలిపిన ఎంపీ కేశినేని నాని**

విజయవాడ : జన సందోహం,కోలాహలం మధ్య అట్టహాసంగా సాగిన తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లిశ్రీ దేవినేని అవినాష్ గారిలి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ వైయస్సార్సీపీ లోక్ సభ అభ్యర్థి లిఎంపీ శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారులి, కుమార్తెలు శ్రీమతి కేశినేని హైమ గారు, శ్రీమతి కేశినేని శ్వేత గార్లు తూర్పు నియోజకవర్గం వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ గారు ఈ రోజు అట్టహాసంగా తన నామినేషన్ దాఖలు చేశారు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎంపీ కేశినేని నాని గారిని ఒక బాబాయ్ లాగా హత్తుకుని ఆశీస్సులు తీసుకున్న దేవినేని అవినాష్ కేశినేని శ్వేత, హైమ గార్లు ర్యాలీ మొదటి నుండి దేవినేని అవినాష్ కు మద్దతు తెలుపుతూ మేయర్ రాయన భాగ్యలక్ష్మి గారు, డిప్యూటీ మేయర్లతో కలిసి వైయస్సార్ కుటుంబ సభ్యులను ఉత్సాహపరుస్తూ ర్యాలీని ముందుకు నడిపించారు.ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మీదుగా రామలింగేశ్వర నగర్, స్క్రూ బ్రిడ్జి, రాణి గారి తోట, సత్యం గారి హోటల్ మీదుగా డీసీఎం గ్రౌండ్ వరకు భారీ ర్యాలీతో చేరుకున్నారు .అడుగడుగునా హారతులు, పూల మాలలతో ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ గారికి బ్రహ్మరథం పట్టారు.బంజారా నృత్యాలు, డప్పులు, డీజేలతో, జగనన్న పాటలతో యువకులతో ఉత్సాహంగా జరిగిన ర్యాలీకి నియోజకవర్గ నలుమూలల నుండి వైయస్సార్సీపీ కుటుంబ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ గారు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ హోదాల్లో వైయస్సార్సీపీ కోసం కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

10వ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దేవినేని అవినాష్:



బుధవారం సాయంత్రం వాసవి నగర్, మారుతి కాలనీ,పి%డ%టి కాలనీ ప్రాంతాలలో వైసీపీ నేతలు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అబ్యర్థి దేవినేని అవినాష్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో ఏ డివిజన్ కి వెళ్లిన వైసీపీ పార్టీకే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ ఇంచార్జ్ కరుటూరి హరీష్ మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే ఎర్రకట్ట రోడ్ డబుల్ లైన్ పనులు ప్రారంభం

**–టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**–మిల్క్ ప్రాజెక్ట్ ఫంక్షన్ హాల్ లో మాటా మంతి కార్యక్రమం**

**–మాటా మంతి ప్రోగ్రామ్ లో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గ ప్రజలు**

**–ప్రజల ప్రశ్నలకు తమ అభిప్రాయాలు పంచుకున్న కేశినేని శివనాథ్, సుజనా**

**పశ్చిమ నియోజకవర్గ ఇంటలెక్చువల్ ఫోరం కమిటీ నిర్వహణ**

విజయవాడ : ఎన్టీఆర్ జిల్లాలోనే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనకబడి వుంది. ఈ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన కొండప్రాంత ప్రజలు వుంటున్న ఇళ్లకు పట్టాలు, రిజిస్ట్రేషన్ సుదపాయం..అలాగే ఎర్రకట్ట రోడ్డు విస్తరణ పనులు అధికారంలో రాగానే ప్రారంభిస్తామని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సాయిరామ్ థియేటర్ సెంటర్ దగ్గర వున్న మిల్క్ ప్రాజెక్ట్ ఫంక్షన్ హాల్ నందు పశ్చిమ నియోజకవర్గ ఇంటలెక్చువల్ ఫోరం కమిటీ ఆధ్వర్యంలో కేశినేని శివనాథ్, సుజనా చౌదరి ముఖ్యఅతిథులుగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజలతో అభివృద్ధి పై మాటా మంతీ కార్యక్రమం జరిగింది. ఈ మాటా మంతీ కార్యక్రమంలో ఈ నియోజకవర్గంలో ప్రజలు పాల్గొని తమ పాంత్ర అభివృద్ధి ఏ విధంగా కృషి చేస్తారు. ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటానికి ఏ ప్రణాళికలతో ముందుకు వెళుతున్నారనే విషయాలపై పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రాగానే ఇసుక విధానం రద్దు చేసి...చాలా మందికి పనులు లేకుండా చేశాడు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తారని, అలాగే బిసిలకు రక్షణ చట్టం చేస్తారని తెలిపారు. పేద ప్రజలకు ప్రమాదంగా తయారైన భూ హక్కు యాజమాన్య చట్టాన్ని రద్దు చేపిస్తామని హామీ ఇచ్చారు.ఇక పశ్చిమ నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా వున్న ట్రాఫిక్ విషయం పై మాట్లాడారు. 2014లో రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నా...విజయవాడలో కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ తో పాటు 34 డబుల్ రోడ్ల వేసి..వాటికి డివైర్స్ నిర్మించాము. ఎర్రకట్ట రోడ్డు విస్తరణ పనులు తాము అధికారంలోకి వచ్చి వుంటే ఇప్పటికి పూర్తి చేసేవాళ్లమని..జగన్ ఈ రోడ్డు విషయమే కాదు..అభివృద్ధికి సంబంధించి ఏ విషయం పట్టించుకోలేదు. తాము అధికారంలోకి రాగానే వెంటనే ఎర్రకట్ట రోడ్డు విస్తరణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. అలాగే మహిళ స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలబడేందుకు అవసరమైన సాయం చంద్రబాబు అందిస్తారని చెప్పారు.

ఇక పశ్చిమ నియోజకవర్గ సమస్యలపై సుజనా చౌదరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని ఈ ప్రాంత అభివృద్ధి కృషి చేస్తానని చెప్పారు. ప్రజల లీగల్ సమస్యలు పరిష్కరించేందుకు ఒక లీగల్ సెల్ ఏర్పాటు చేస్తానన్నారు. సిల్క్ డెవలప్ మెంట్స్ సెంటర్స్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంటలెక్చువల్ ఫోరం కమిటీ సభ్యులు రామపిళ్లశ్రీనివాస్, గోగిశెట్టి వెంకటేశ్వరరావు, లింగిపల్లి రామకృష్ణ, ముక్కా వెంకటరమణ, కొణిజేటి రమేష్, గుజ్జారి అమర్, నూకల నాగేశ్వరరావు, పీతా బుజ్జి, సుకాసి, సముద్రాల ప్రసాద్, బిజెపి నాయకులు పైలా సోమినాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్, జనసేన మహిళ నాయకురాలు రజనీలతో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

